

# 11 ఏళ్లలో 86 విదేశీ పర్యటనలు

## భారదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని మెచ్చుకుంటున్న ప్రపంచ దేశాలు

- ప్రధాని మోదీ ఎప్పుడు ఎక్కడికి వెళ్లారు?
- ప్రధాని నరేంద్ర మోదీ ఈ దిశగా ఎంతో కృషి
- ప్రధాని మోదీ పలు దేశాలతో దౌత్యపరమైన సమావేశాలు
- ప్రధాని నరేంద్ర మోదీ 86 విదేశీ పర్యటనలు జరపడం విశేషం

**ఈ-కబురు, ఢిల్లీ:**

భారదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలన్నీ మెచ్చుకుంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ దిశంగా ఎంతో కృషి చేస్తున్నారు. గడచిన దశాబ్ధ కాలంలో ప్రధాని మోదీ పలు దేశాలతో దౌత్యపరమైన సమావేశాలు నిర్వహించారు. ఈ నేపద్యంలో భారత్ ప్రపంచంలోని పలు దేశాల నడుమ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. ప్రధాని మోదీ ఈరోజు(సోమవారం ఫిబ్రవరి 10, 2025) ఫ్రాన్స్‌లో మూడు రోజుల పర్యటనకు బయల్దేరివెళ్లారు. అనంతరం అక్కడ్నుంచి అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు మోదీ. అమెరికాలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు మోదీ. అయితే గడచిన 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ 86 విదేశీ పర్యటనలు జరపడం విశేషం. (మిగతా 2 వ పేజీలో)

# ప్రజాస్వామ్యంలోభౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు



- చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగరాజన్‌పై జరిగిన దాడిని ఖండించిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి
- రంగరాజన్‌కు బీజేపీ అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది
- ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగరాజన్‌పై జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఖండించారు. 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు.

**ఈ-కబురు, హైదరాబాద్ :**

అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి. ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న శ్రీ రంగరాజన్.. దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బీజేపీ శ్రీ రంగరాజన్ గారికి అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది మనవిచేస్తున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### దాడి ఇలా..

సీఐ పవన్‌కుమార్ కథనం ప్రకారం శుక్రవారం రంగరాజన్ ఇంటికి కొందరు వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపన కోసం తమతో కలిసి పని చేయాలని, సైన్యాన్ని (మిగతా 2 వ పేజీలో)





# కుంభమేళాలో మంత్రి కోమటిరెడ్డి పవిత్ర స్నానం

ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా కొనసాగుతోంది.

యూపీలోని ప్రయాగరాజ్‌లో ఎంతో వైభవంగా మహా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుంభమేళాలో పుణ్య స్నానాలు 2

# నువ్వు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా

- ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది.
- రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు
- అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు
- బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం

అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెస్తున్నారు 2

ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు తెలుస్తోంది



- ఈరోజు (సోమవారం) త్రివేణీ సంగమానికి భారీ సంఖ్యలో భక్తులు
- ప్రయాగ్‌రాజ్‌లోని రోడ్లపై విపరీతమైన ట్రాఫిక్‌జామ్
- సంగమం రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల భారీ రద్దీ
- కుంభమేళాకు వచ్చే భక్తులకు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక సదుపాయాలు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో పవిత్రస్నానాలు ఆచరించేందుకు ఈరోజు(సోమవారం) భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఎటువంటి ప్రమాదకర ఘటన జరగకుండా ఉ ండేందుకు ప్రయాగ్‌రాజ్ సంగమం రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. దీంతో రైలు ప్రయాణికులు ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇక్కడి పరిస్థితి సాధారణ స్థితికి చేరుకున్నాక, సంగమం స్టేషన్‌ను తిరిగి తెరుస్తామని అధికారులు చెబుతున్నారు.

**ఈ-కబురు, ప్రయాగ్‌రాజ్:**

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రతిరోజూ భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌లోని రోడ్లపై విపరీతమైన ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతోంది. ఇదేతరహాలో సంగమం రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల భారీ రద్దీ ఏర్పడుతోంది. దీనిని నివారించేందుకు ఈస్టేషన్‌ను మూసివేయాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు రైల్వేశాఖ అదనపు రైళ్లను నడుపుతోంది. అలాగే కుంభమేళాకు వచ్చే భక్తులకు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.



# మహా కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

## ప్రయాగ్‌రాజ్ సంగమం స్టేషన్ మూసివేత

# నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా

- ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది.
- రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు
- అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు
- బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ఈ-కబురు, హైదరాబాద్ :**
ఏడాదిగా కొడంగల్‌లో దుర్యోధనుడి పాలన సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.సోమవారం(ఫిబ్రవరి10) కోస్గిలో జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.'ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది. 14 నెలలుగా రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు.

అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు. కుట్రతో అదానీకి,తన అల్లుడి కంపెనీకి భూములు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.లగచర్ల బాధితుల తరపున బీఆర్ఎస్ ఢిల్లీలో పోరాడింది.

### రైతుదీక్షలో కేటీఆర్ కామెంట్స్..

రాష్ట్రంలో 25 శాతం మంది రైతులకు కూడ రుణమాఫీ కాలేదు. తమ హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాల్లో రైతుబంధు వేశాం. ఈ ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు 17 వేల 500 రూపాయలు బాకీ ఉంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం. ఇక్కడి కంది రైతుల దాన్యం కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. లగచర్లలో భూములకు ఒక్కో ఎకరానికి నీవు ఇచ్చే 20 లక్షలకు అదనంగా పార్టీ పరంగా 5 లక్షల రూపాయలు ఇస్తాం రేవంత్ రెడ్డి సొంత పొలాలు కంపెనీలకు ఇవ్వాలి. తెలంగాణలో ఎక్కడ రైతులకు,పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేం రక్షణగా ఉంటాం. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే.

# భార్యతో గొడవపడి.. పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న భర్త

**ప్యాట్నీ సెంటర్‌లోని ఓ వస్త్రదుకాణంలో ఘటన**

**సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెనుముప్పు**

**ఈ-కబురు, హైదరాబాద్ :**
భార్యతో గొడవ పడిన భర్త..ఆమె పనిచేసే దుకాణానికి వెళ్లి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఈ ఘటన మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం..దోమలగూడ తాళ్లబస్తీకి చెందిన శ్రవణ్‌కుమార్ రాణి గంజ్‌లోని బేరింగ్ షాపులో పనిచేస్తున్నాడు. ఇతనికి మౌనిక తో 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు ఉంది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఆమెపై అను మానంతో కొట్టడం, తిట్టడం చేస్తుండటంతో ఎనిమిదే ళ్లుగా ఇద్దరూ విడిగా ఉంటున్నారు. శ్రవణ్‌కుమార్ తాళ్ల బస్తీలో ఉంటుండగా మౌనిక దోమలగూడలో నివసిస్తూ ప్యా ట్నీ సెంటర్‌లోని కామాక్షి సిల్క్స్‌లో రెండున్నరేళ్లుగా క్యాషియ ర్‌గా పని చేస్తోంది. విడివిడిగా ఉంటున్నా ఇద్దరూ అప్పుడ ప్పుడూ మాట్లాడుకునే వారు. కుమార్తె కూడా గత 8 నెలల నుంచి శ్రవణ్‌కుమార్ వద్దే ఉంటోంది.

### పెట్రోల్ బాటిళ్లతో వచ్చి..

ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ప్యాట్నీ సెంటర్‌లోని కామాక్షి సిల్క్స్‌కు కుమార్తెతో సహా వచ్చిన శ్రవణ్‌కుమార్ భార్యతో గొడవ పడ్డాడు. షాపులో పనిచేసే సిబ్బంది అతడిని వారించి బయటకు పంపించారు. మళ్లీ 8.15 గంటలకు షాపు వద్దకు వచ్చిన శ్రవణ్‌కుమార్ తనతో పాటు వాటర్ బాటిళ్లలో పెట్రోల్ తీసుకుని వచ్చాడు. రావడం రావడమే ప్రధాన ద్వారం వద్దకు చేరుకుని బాటిల్‌లోని పెట్రోల్‌ను కింద పోశాడు. సిబ్బంది అతడిని వారిస్తుండగానే చేతిలో ఉ న్న లైటర్‌తో నిప్పంటించాడు. వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి అతనికి అంటుకున్నాయి. అక్కడ ఉ న్న కొన్ని చీరెలు, సామగ్రితో పాటు సిబ్బంది మొబైల్ ఫోన్లు కాలిపోయాయి.

### 50 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రికి...

సిబ్బంది వెంటనే అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది, మార్కెట్ పోలీసులు, షోరూం సిబ్బంది కలిసి మంటలను ఆర్పివేశారు. సకాలంలో మాల్‌లోని సిబ్బంది తమ దగ్గర ఉన్నఅగ్నిమాపక పరికరాలతో మంటలను కొద్దిగా అదుపులోకి తేవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. శ్రవణ్‌కుమార్ 50శాతంకు పైగా కాలిన గాయాలతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్, మార్కెట్ ఎస్ఐ శ్రీవర్ధన్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.



**ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు**

# ఏ మాత్రం స్థానం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేయాలని కోరారు. ఉగాది వరకు సమయం ఇస్తున్నామని, సహకరించకుంటే నిన్ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. రంగరాజన్ అంగీకరించకపోవడంతో వాగ్వాదం జరిగింది. దీంతో నిందితులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా కేసు దర్యాప్తు జరిపామని, ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.

# పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం

**ఈ-కబురు, హైదరాబాద్ :**
నగరంలోని పాతబస్తీలో భారీ అగ్నిప్రమాద ఘటన చోటుచేసుకుంది. పాతబస్తీలోని మదీనా, అబ్బాస్ టవర్స్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెస్తున్నారు. వివరాల ప్రకారం.. పాతబస్తీలోని దివాన్‌దేవిడిలో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మదీనా, అబ్బాస్ టవర్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో భవనం నాలుగో అంతస్తులోని వస్త్ర దుకాణం నుంచి వచ్చిన మంటలు.. పక్కనే ఉన్న ఇతర దుకాణాలకు కూడా వ్యాపించాయి. ఎగిసిపడుతున్న మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో, ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది 10 ఫైరింజన్లతో మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# కుంభమేళాలో మంత్రి కోమటిరెడ్డి పవిత్ర స్నానం

**ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా కొనసాగుతోంది.**

**యూపీలోని ప్రయాగరాజ్‌లో ఎంతో వైభవంగా మహా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహా కుంభమేళాలో పుణ్య స్నానాలు**

లక్నో: యూపీలోని ప్రయాగరాజ్‌లో ఎంతో వైభవంగా మహా కుంభమేళా జరుగుతోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, కోమటిరెడ్డి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డికి అక్కడి పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా కొనసాగుతోంది. కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుంభమేళాకు వెళ్లారు. సోమవారం ఉదయం 5.10 గంటలకు ప్రయాగరాజ్‌లోని సంగం ఘాట్‌లో పవిత్ర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సుభిక్షంగా ఉ ండాలని సంగం ఘాట్‌లో ప్రత్యేక పూజలు చేశారు.

# రైల్వే ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించాలి

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్..**



**ఈ-కబురు, హైదరాబాద్ :**
దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు, అనగా ఫిబ్రవరి 10 , 2025 న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రత మరియు రైల్వే ఆస్తుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత పై వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. .
ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ గారు, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి. ఆర్. ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ ఈ సమీక్షా సమావేశంలో, జోన్‌లోని భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై వివరణాత్మక సమీక్షను నిర్వహించారు. క్లోజ్డ్-సర్క్యూట్ టెలివిజన్ ఏర్పాటు చేయబడని ప్రదేశాలలో భద్రతను పర్యవేక్షించడానికి క్లోజ్డ్-సర్క్యూట్ టెలివిజన్ (సి.సి.టి.వి) నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన డివిజనల్ రైల్వేమేనేజర్లను ఆదేశించారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలు ఏవైనా ఉంటే, వాటిని పర్యవేక్షించడంలో సి.సి.టి.వి నిఘా వ్యవస్థ ప్రభావవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. స్టేషన్ యార్డులు మరియు సైడింగ్‌లలో స్టేబుల్డ్ చేయబడిన కోచ్‌లు సరిగ్గా లాక్ చేయబడ్డాయని నిర్ధారణ చేయాలని మరియు మరియు స్టేషన్ యార్డులు మరియు సైడింగ్‌లు వంటి అన్ని రైల్వే ప్రాంగణాలలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని డివిజనల్ అధికారులకు ఆయన సూచించారు.జనరల్ మేనేజర్ రన్నింగ్ స్టాఫ్ (లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు మరియు గార్డు) వారి ప్రయాణానికి ముందు లోకో తనిఖీ, భద్రతా పరికరాల లభ్యత, భద్రతకు సంబంధించిన సాహిత్యం మరియు వేగానికి సంబంధించిన కాషన్ ఆర్డర్ వంటి ఆదేశాలు తప్పనిసరి కార్యకలాపాలను పాటించడం కోసం వివరణాత్మక డ్రైవ్ లను నిర్వహించాలని డివిజనల్ రైల్వేమేనేజర్లను ఆదేశించారు. విధులకు వచ్చే ముందు సరైన విశ్రాంతి తీసుకొని, సరైన ఆరోగ్యాన్ని కాపాడుకునే సిబ్బందికి సి.ఎల్.ఐలు (చీఫ్ లోకో ఇన్స్పెక్టర్లు) కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆయన నొక్కి చెప్పారు.జోన్ వ్యాప్తంగా పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు వంటి అగ్ని నిరోధక భద్రతా వస్తువుల లభ్యతను అరుణ్ కుమార్ జైన్ సమీక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి అన్ని భద్రతకు సంబంధించిన/ అవసరమైన పరికరాల నిల్వలను తగినంత ఉ ంచడానికి మెరుగైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారుఅరుణ్ కుమార్ జైన్ జోన్ అంతటా రైళ్ల సమయపాలన పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

# 11 ఏళ్లలో 86 విదేశీ పర్యటనలు..

(మొదటి పేజీ తరువాయి)

**ప్రధాని మోదీ విదేశీ పర్యటనల జాబితా**

భూటాన్ (జూన్ 15, 2014 నుండి జూన్ 16, 2014 వరకు)
బ్రెజిల్( జూలై 13, 2014 – జూలై 17, 2014)
నేపాల్ (ఆగస్టు 03, 2014 – ఆగస్టు 04, 2014)
జపాన్ (ఆగస్టు 30, 2014 – సెప్టెంబర్ 03, 2014)
అమెరికా(26, 2014 – సెప్టెంబర్ 30, 2014)
మయన్మార్, ఆస్ట్రేలియా, ఫిజీ (నవంబర్ 11, 2014 – నవంబర్ 19, 2014)
నేపాల్ (నవంబర్ 25, 2014 – నవంబర్ 27, 2014)
సీషెల్స్, మారిషస్, శ్రీలంక (మార్చి 10, 2015 – మార్చి 14, 2015)
సింగపూర్ (మార్చి 29, 2015 – మార్చి 29, 2015)
ఫ్రాన్స్, జర్మనీ, కెనడా (ఏప్రిల్ 10, 2015 – ఏప్రిల్ 18, 2015)
చైనా, మంగోలియా, దక్షిణ కొరియా (మే 14, 2015 – మే 19, 2015)
బంగ్లాదేశ్ (జూన్ 06, 2015 – జూన్ 07, 2015)
రష్యా(జూలై 06, 2015 – జూలై 13, 2015)
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఆగస్టు 16, 2015 – ఆగస్టు 17, 2015)
ఐర్లాండ్ , అమెరికా ( సెప్టెంబర్ 23, 2015 – సెప్టెంబర్ 29, 2015)
యునైటెడ్ కింగ్‌డమ్, టర్కీ(నవంబర్ 12, 2015 – నవంబర్ 16, 2015)
మలేషియా, సింగపూర్(నవంబర్ 21, 2015 – నవంబర్ 24, 2015)
ఫ్రాన్స్(నవంబర్ 29, 2015 – నవంబర్ 30, 2015)
రష్యా(డిసెంబర్ 23, 2015 – డిసెంబర్ 24, 2015)
బెల్జియం, అమెరికా, సౌదీ అరేబియా(మార్చి 30, 2016 – ఏప్రిల్ 03, 2016)
ఇరాన్ (మే 22, 2016 – మే 23, 2016)
ఆఫ్ఘనిస్తాన్, ఖతార్, స్విట్జర్లాండ్, అమెరికా, మెక్సికో (జూన్ 04, 2016 – జూన్ 08, 2016)
ఉజ్బెకిస్తాన్ (జూన్ 23, 2016 – జూన్ 24, 2016)
మొజాంబిక్, దక్షిణాఫ్రికా, టాంజానియా, కెన్యా(జూలై 07, 2016 – జూలై 11, 2016)
వియత్నాం, చైనా(సెప్టెంబర్ 02, 2016 – సెప్టెంబర్ 05, 2016)
లావోస్(సెప్టెంబర్ 07, 2016 – సెప్టెంబర్ 08, 2016)
జపాన్(నవంబర్ 11, 2016 – నవంబర్ 12, 2016)
శ్రీలంక (మే 11, 2017 – మే 12, 2017)
జర్మనీ, స్పెయిన్, రష్యా, ఫ్రాన్స్(మే 29, 2017 – జూన్ 03, 2017)
కజకిస్తాన్(జూన్ 08, 2017 – జూన్ 09, 2017)
పోర్చుగల్, అమెరికా, నెదర్లాండ్స్(జూన్ 24, 2017 – జూన్ 27, 2017)
ఇజ్రాయెల్, జర్మనీ(జూలై 04, 2017 – జూలై 08, 2017)
చైనా, మయన్మార్(సెప్టెంబర్ 03, 2017 – సెప్టెంబర్ 07, 2017)
ఫిలిప్పీన్స్(నవంబర్ 12, 2017 – నవంబర్ 14, 2017)
దావోస్ (స్విట్జర్లాండ్)(జనవరి 22, 2018 – జనవరి 23, 2018)
జోర్డాన్, పాలస్తీనా, యుఎఈ, ఒమన్(ఫిబ్రవరి 09, 2018 – ఫిబ్రవరి 12, 2018)
స్వీడన్, యూకె, జర్మనీ(ఏప్రిల్ 16, 2018 – ఏప్రిల్ 20, 2018)
చైనా (ఏప్రిల్ 26, 2018 – ఏప్రిల్ 28, 2018)
నేపాల్(మే 11, 2018 – మే 12, 2018)
రష్యా (మే 21, 2018 – మే 22, 2018)
ఇండోనేషియా, మలేషియా, సింగపూర్(మే 29, 2018 – జూన్ 02, 2018)
చైనా(జూన్ 09, 2018 – జూన్ 10, 2018)
రువాండా, ఉగాండా, దక్షిణాఫ్రికా(జూలై 23, 2018 – జూలై 28, 2018)
నేపాల్(ఆగస్టు 30, 2018 – ఆగస్టు 31, 2018)
జపాన్(అక్టోబర్ 27, 2018 – అక్టోబర్ 30, 2018)
సింగపూర్(నవంబర్ 13, 2018 – నవంబర్ 15, 2018)
మాల్దీవులు(నవంబర్ 17, 2018 – నవంబర్ 17, 2018)
అర్జెంటీనా(నవంబర్ 28, 2018 – డిసెంబర్ 03, 2018)
దక్షిణ కొరియా(ఫిబ్రవరి 21, 2019 – ఫిబ్రవరి 22, 2019)
మాల్దీవులు, శ్రీలంక (జూన్ 08, 2019 – జూన్ 09, 2019)
కిర్గిజ్స్తాన్(జూన్ 13, 2019 – జూన్ 14, 2019)
జపాన్ పర్యటన (జూన్ 27, 2019 – జూన్ 29, 2019)
భూటాన్(ఆగస్టు 17, 2019 – ఆగస్టు 18, 2019)
ఫ్రాన్స్, యూఎఈ, బహ్రెయిన్(ఆగస్టు 22, 2019 – ఆగస్టు 27, 2019)
రష్యా (సెప్టెంబర్ 04, 2019 – సెప్టెంబర్ 05, 2019)
అమెరికా(సెప్టెంబర్ 21, 2019 – సెప్టెంబర్ 28, 2019)
సౌదీ అరేబియా(అక్టోబర్ 28, 2019 – అక్టోబర్ 29, 2019)
థాయిలాండ్(నవంబర్ 02, 2019 – నవంబర్ 04, 2019)
బ్రెజిల్(నవంబర్ 13, 2019 – నవంబర్ 15, 2019)
బంగ్లాదేశ్(మార్చి 26, 2021 – మార్చి 27, 2021)
అమెరికా(సెప్టెంబర్ 22, 2021 – సెప్టెంబర్ 25, 2021)
ఇటలీ, స్కాట్లాండ్(అక్టోబర్ 29, 2021 – నవంబర్ 02, 2021)
జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్ (మే 02, 2022 – మే 05, 2022)
నేపాల్ (మే 16, 2022 – మే 16, 2022)
జపాన్ (మే 23, 2022 – మే 24, 2022)
జర్మనీ, యూఏఈ(జూన్ 26, 2022 – జూన్ 28, 2022)
ఉజ్బెకిస్తాన్( సెప్టెంబర్ 15, 2022 – సెప్టెంబర్ 16, 2022)
జపాన్(సెప్టెంబర్ 27, 2022 – సెప్టెంబర్ 27, 2022)
ఇండోనేషియా(నవంబర్ 14, 2022 – నవంబర్ 16, 2022)
జపాన్, పాపువా న్యూ గినియా, ఆస్ట్రేలియా(మే 19, 2023 – మే 25, 2023)
అమెరికా, ఈజిప్టు(జూన్ 20, 2023 – జూన్ 25, 2023)
ఫ్రాన్స్, యూఏఈ(జూలై 13, 2023 – జూలై 15, 2023)
దక్షిణాఫ్రికా, గ్రీస్(ఆగస్టు 22, 2023 – ఆగస్టు 26, 2023)
ఇండోనేషియా (సెప్టెంబర్ 06, 2023 – సెప్టెంబర్ 07, 2023)
దుబాయ్ పర్యటన (నవంబర్ 30, 2023 – డిసెంబర్ 01, 2023)
యూఏఈ, ఖతార్(ఫిబ్రవరి 13, 2024 – ఫిబ్రవరి 15, 2024)
భూటాన్(మార్చి 22, 2024 – మార్చి 23, 2024)
ఇటలీ(జూన్ 13, 2024 – జూన్ 14, 2024)
రష్యా, ఆస్ట్రియా(జూలై 08, 2024 – జూలై 10, 2024)
పోలాండ్, ఉక్రెయిన్(ఆగస్టు 21, 2024 – ఆగస్టు 23, 2024)
బ్రూనై,సింగపూర్(సెప్టెంబర్ 03, 2024 – సెప్టెంబర్ 05, 2024)
అమెరికా(సెప్టెంబర్ 21, 2024 – సెప్టెంబర్ 24, 2024)
లావోస్(అక్టోబర్ 10, 2024 – అక్టోబర్ 11, 2024)
రష్యా(అక్టోబర్ 22, 2024 – అక్టోబర్ 23, 2024)
నైజీరియా, బ్రెజిల్, గయానా(నవంబర్ 16, 2024 – నవంబర్ 22, 2024)
ప్రధాని మోదీ కువైట్ పర్యటన (డిసెంబర్ 21, 2024 – డిసెంబర్ 22, 2024)





## ఆంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 10 : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేతాజీ నగర్ లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు సోమవారం మాజీ కార్పొరేటర్ సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబాను ఘనంగా సన్మానించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ నేతాజీ నగర్ అభయ ఆంజనేయస్వామి దేవాలయం పూజల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, నేతాజీ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.




## మెక్సికో ప్రమాదంలో 41 మంది మృతి

**ఈ-కబురు, మెక్సికో సిటీ:**

ఫిబ్రవరి 10 : మెక్సికో సిటీ: మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్షిణ ప్రాంతంలోని టబాస్కోలో శనివారం తెల్లవారుజామున బస్సు ట్రక్కును ఢీకొనడంతో 41 మంది మృతి చెందారు. మరణించిన వారిలో 38 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. బస్సు 48 మంది ప్రయాణికులతో దక్షిణ మెక్సికోలోని కాన్కున్ నుంచి టబాస్కోకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

బస్సు ట్రక్కును ఢీకొనడంతో తీవ్రమైన మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలిపోయింది. మెటల్ ఫ్రేమ్ మాత్రమే మిగిలిపోయింది. 41 మంది సజీవ దహనమయ్యారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వారిని గుర్తించడం కష్టమవుతోంది. 18 మందిని మాత్రమే గుర్తించగలిగామని టబాస్కో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

## కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో కార్మికుల ధర్నా

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 10 : శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్ లో గల రంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ప్రైవేటుగా విధులు నిర్వహిస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ ఉద్యోగులు తమ జీతాల కోసం ఆందోళన చేపట్టారు. గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో ఈ నెల 6వ తేదీ నుంచి సోమవారం వరకూ రోజు ఓ గంట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా అనంతరం కొండాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ అనురాగిణి రెడ్డికి వినతి పత్రం అందజే శారు. ప్రైవేటు ఏజన్సీ వారు జీతాలు సమయానికి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతు న్నారని, రెక్కాడితే గానీ డొక్కాడని తమకు ప్రభుత్వం వెంటనే జీతాలు అందేలా చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, యం. రాజు, సిద్ధి రాములు, సుబ్రమణ్యం, చేన్నమ్మా, అమృత, మానేమ్మ, మహ్మద్ అభేద్, మంజు, ఎం. రమ, నవ్య, సుజాత, మల్లీశ్వరి, బి.లక్ష్మి, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## హమాస్, గాజాపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**ఈ-కబురు, వాషింగ్టన్:**

ఫిబ్రవరి 10 :వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా అంశంపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాను స్వాధీనం చేసుకోవడానికి కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేశారు. అంతిమంగా గాజాను స్వాధీనం చేసుకోవాలనుకుంటున్నట్టు కుండబద్దలు కొట్టారు. ఇదే సమయంలో హమాస్ తిరిగి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పుకొచ్చారు. పాలస్తీనాకు చెందిన గాజాపై డొనాల్డ్ ట్రంప్ తన మనసులోకి మాటను బయట పెట్టారు. తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'అమెరికా ఆధ్వర్యంలో గాజాను పునర్ నిర్మించే బాధ్యతను తీసుకుంటామన్నారు.దీప్రత్యామ్నాయం లేదు కనుకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారు. అంతిమంగా గాజాను స్వాధీనం చేసుకోవాలనుకుంటున్నాం. హమాస్ తిరిగి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అమెరికాపై ఉంది' అంటూ కామెంట్స్ చేశారు. దీంతో, ట్రంప్ వ్యాఖ్యలపై గాజా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు కూడా గాజాపై ట్రంప్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. గాజాలో పాలస్తీనియన్లందరినీ వేరే ప్రాంతానికి తరలించి, అక్కడే శాశ్వత నివాసాలు ఏర్పాటు చేస్తామంటూ ట్రంప్ ప్రకటించారు. అనంతరం అక్కడ అమెరికా బలగాలను దించి, భారీగా పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపడతామన్నారు. శాశ్వతమైన మంచి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ప్రస్తుతము న్నట్లుగా కాకుండా అప్పుడు గాజాలో సంతోషంగా ఉండొచ్చు. తుపాకీ కాల్పులు, ఎవరైనా పొడు స్తారని, చంపేస్తారని భయాలుండవు. అమెరికా దీర్ఘకాల యాజమాన్యంలో మధ్యధర సముద్ర తీరంలోని ఆ ప్రాంతంలో పునర్నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు.

## శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌కు సీయం ఫోన్..

**ఈ-కబురు,(హైదరాబాద్):**

ఫిబ్రవరి 10 : చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.. సీఎం రేవంత్ రెడ్డి రంగరాజన్‌ను సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. దాడి విషయం ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ దాడికి పాల్పడిన వారు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతా ధికారులను సీఎం ఆదేశించారు.చిలుకూ రు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకు డు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్ర నగర్ డీసీపీ శ్రీనివాస్ సోమవారంవిలేకర్ల సమావేశంలో వివరిం చారు. 2022లో రామరాజ్యం పేరుతో సోషల్ మీడియాలో సంస్థను కొవ్వూరి వీర రాఘవ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. ఆ క్రమంలో సోషల్ మీడియాలో భగవద్గీత శ్లోకాలతో పాటు హిందువులు.. ఈ సంస్థ లో చేరే విధంగా వీడియోలు పోస్ట్ చేశాడన్నారు. ఈ సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే రూ. 20 వేలు జీతం ఇచ్చే విధంగా ప్రకటనలు చేశాడని తెలిపారు.రాఘవ రెడ్డి మాట లు నమ్మి దాదాపు 25 మంది ఈ రామ రాజ్యం ఆర్మీలో చేరారన్నారు. ఈ జనవరి 24వ తేదీన ఆంధ్ర ప్రదేశ్‌లోని తణుకు పట్టణంలో సమావేశమయ్యారని వివరించారు.

## ఉత్తమ విధ్యా భోదనతోనే విద్యా సంస్థలకు గుర్తింపు..





### ఆరిజిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రమోద్

### ఘనంగా ఆరిజిన్ గ్రూప్ వార్షికోత్సవ వేడుక '. ఆరిజిన్ ఊర్జా'

**ఈ-కబురు, పటాన్ చెరు :**

ఫిబ్రవరి 10 : ఉన్నత ప్రమాణాలు పాటించి, ఉత్తమ విద్యా భోదన అందించే విద్యా సంస్థలకే మంచి గుర్తింపు లభిస్తుందని ఆరిజిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రమోద్ తక్కలపల్లి పేర్కొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో గత పదిహేనేళ్లుగా సక్సెస్ బాటలో నడుస్తున్న ఆరిజిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆన్యువల్ డే కార్యక్రమాన్ని శనివారం రాత్రి బీహెచ్ ఈఎల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఆరిజిన్ ఊర్జా పేరుతో నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌లో విద్యార్థుల ఆట పాటలు అందరినీ అలరించాయి. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఊర్జాలో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు, స్కూల్ స్టూడెంట్స్ బ్యాండ్ తదితర కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ మంచి వాతావరణంలో విద్యార్థులకు విద్యను అందించాలని అన్నారు. హై క్వాలిటీ ఎడ్యుకేషన్ విషయంలో ఆరిజిన్ స్కూల్స్ రాజీ పడవని, తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొని ఆరిజిన్ విజయ పథంలో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జపాన్ బెనెస్సీ ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ డైసుఖీ మాట్లాడుతూ భోదనా పద్దతులలో మార్పులతోనే గ్లోబల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ మారుతుందని అభిప్రాయపడ్డారు. ఆరిజిన్ విద్యార్థుల భవిష్యత్తు కోసం తమవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరిజిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కో డైరెక్టర్ అర్చన తక్కలపల్లి, ప్రిన్సిపల్ కవిత రాయి, ఎంఈఓ పీపీ రాథోడ్, ట్రెస్మా హైద్రాబాద్ జనరల్ సెక్రటరీ శివరామ క్రిష్ణ, ఆచార్య డాక్టర్ ఫణి కుమార్, ఆరిజిన్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేవైసీ అప్డేట్ పేరుతో ఓటిపి అడుగుతారు ఇవ్వవద్దు..



### సైబర్ మోసాలకు గురికావద్దు.

### మహంకాళి ఇన్స్పెక్టర్ కె. పరుశురాం

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 10 : కేవైసీ అప్డేట్ పేరుతో మీకు ఓటీపీ వస్తుంది చెప్పండి. అంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి వారి పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలంటూ, మహంకాళి ఇన్స్పెక్టర్ కే.పరుశురాం విద్యార్థులకు సూచించారు. సోమవారం మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని తపస్యా కళాశాలలో మహంకాళి ఇన్స్పెక్టర్ కె పరుశురామ్ ఆధ్వర్యంలో ఎస్సై సుబ్రహ్మణ్యం ,సైబర్ క్రైమ్ వారియర్ శ్యామ్ లు విద్యార్థులకు జరుగుతున్న సైబర్ నేరాలను గురించి స్కిట్ రూపంలో ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు బ్యాంకు సిబ్బంది అని చెప్పి పరిచయం చేసుకుని ఫోన్లో సంప్రదిస్తూ మీ కేవైసీ అప్డేషన్ చేయాలని మీకు ఓటీపీ వస్తుంది చెప్పండి అంటూ తెలుసుకోవడం జరుగుతుందనీ, బెట్టింగ్ యాప్స్ వాట్సఅప్ ఇన్స్టాగ్రామ్ స్నాప్ చాట్ టెలిగ్రామ్ యాప్ లకు లింకులను పంపించి వాటిని క్లిక్ చేయడం ద్వారా వారి అకౌంట్ నుంచి సమాచారాన్ని తీసుకోవడంతో పాటు బ్యాంక్ అకౌంట్ నుంచి ఆటోమేటిక్గా అమౌంట్ కట్ చేసుకుంటారని అందుకే తెలియని నెంబర్ నుంచి వాట్సఅప్ వీడియో కాల్ చేయడం తక్కువ రేట్లకు మొబైల్స్ క్లోత్స్ వెహికల్స్ అనే పేర్లు పెట్టి అమాయకులను మోసం చేయడం జరుగుతుందని అన్నారు.

అలాంటి మోసాల పై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఇన్స్పెక్టర్ వారికి సూచించారు ఏదైనా సైబర్ నేరం జరిగినట్లయితే 1930కు కాల్ చేసి ఏ నెంబర్ నుండి ఈ మెయిల్ గాని లింకు వచ్చిందో తెలియజేసినట్లయితే వాటిని బ్లాక్ చేసి పోయిన అమౌంట్ ని ఆపే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివారం న్యూ ఓర్లీన్స్‌లోని ఎయిర్ ఫోర్స్ వన్‌లో మీడియా ముందు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పెంపుకు సంబంధించిన ప్రకటన చేశారు. ఇది ఇంకా అమల్లోకి రాలేదు.. బహుశా ఒకటి లేదా రెండు రోజుల్లో అమలయ్యే అవకాశం ఉంది. ట్రంప్ విధించనున్న పన్ను ఏ దేశాలను లక్ష్యంగా చేసుకుని విధిస్తున్నారు?.. ఏ దేశాలకు మినహాయింపులు ఉంటాయనే విషయం వెల్లడించలేదు.

**డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత.. అనేక కీలక ప్రకటనలు చేశారు. ఇప్పుడు తాజాగా దిగుమతి వస్తువులపై.. దిగుమతి సుంకాలను 25 శాతం పెంచనున్నట్లు సమాచారం. అమెరికాలోకి ప్రవేశించే ఉక్కు, అల్యూమినియంపై ట్యాక్స్ పెంపు జరిగితే.. కెనడా, బ్రెజిల్, మెక్సికో, సౌత్ కొరియా, జపాన్ వంటి దేశాలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.**



# ట్రంప్ నిర్ణయం.. ఈ దేశాలపై ప్రభావం!

ట్రంప్ చేసిన ప్రకటన అన్ని దేశాలకు వర్తిస్తే.. ఇండియాపై కూడా ప్రభావం ఉంటుంది. అమెరికాకు ఇనుము %డ% ఉక్కు వస్తువులను ఎగుమతి చేసే అతిపెద్ద దేశాలలో భారతదేశం ఒకటి కాకపోయినా.. సంవత్సరానికి కేవలం మూడు బిలియన్ల డాలర్ల విలువైన ఎగుమతులు మాత్రమే. అయినప్పటికీ కొంత ప్రభావం ఉంటుందని స్పష్టమవుతోంది.

అమెరికా విధానాలను సహరించని.. దేశాల దిగుమతులపై సుంకాలను పెంచనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. చెప్పినట్లుగానే కొన్ని రోజులకు ముందు చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాల దిగుమతులపై సుంకాలను పెంచేశారు. ఎన్నికల సమయంలో కూడా ట్రంప్ ట్యాక్స్ మీద పదేపదే వ్యాఖ్యానించారు. అమెరికా పరిశ్రమలను రక్షించడానికి, వాణిజ్య సమతుల్యతలను మెరుగుపరచడమే తన ఉద్దేశ్యమని, ఈ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెబుతున్నారు.

డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాలు ప్రపంచంలోని చాలా దేశాలపై ప్రభావం చూపిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే ఇతర ప్రధాన దేశాలు తప్పకుండా ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ దూకుడు ప్రపంచ వ్యాపార నాయకుల ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తోంది. అయితే రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో తెలియాల్సి ఉంది.




వేసవి కాలం సమీపిస్తుండటంతో వినియోగదారుల దృష్టిని ఆకర్షించి అమ్మకాలను పెంచుకునేందుకు కన్స్యూమర్ గూడ్స్ కంపెనీలు మెగా మార్కెటింగ్‌కు సిద్ధమవుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఐపీఎల్ వంటి ప్రధాన ఈవెంట్లు, వేసవి సెలవులు ప్రారంభంకానుండడంతో అధిక డిమాండ్ నెలకొంటుందని సంస్థలు అంచనా వేస్తున్నాయి. దాంతో ఈ వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన కంపెనీలు కొత్త బ్రాండ్ల ఆవిష్కరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.

# వేసవి కాలం కంపెనీలకు లాభం!

### ప్రధాన ఈవెంట్లు..

వేసవిలో వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వంటి ముఖ్యమైన ఈవెంట్లను సద్వినియోగం చేసుకోవడం కన్స్యూమర్ గూడ్స్ కంపెనీల కీలక వ్యూహాల్లో ఒకటి. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడానికి, ప్రేక్షకుల ఆదరణ పొందేందుకు ఐపీఎల్ భారీ వేదిక కానుంది. కోకాకోలా, హావ్‌మోర్ ఐస్‌క్రీమ్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్.. వంటి సంస్థలు ప్రమోషన్ క్యాంపెయిన్స్ సిద్ధం చేస్తూ ఐపీఎల్ సీజన్ కోసం ప్రత్యేకంగా ప్రీమియం ఉత్పత్తులను ప్రవేశపెడుతున్నాయి. చాలా కంపెనీలు తమ బ్రాండ్ సాఫ్ట్ డ్రింక్స్, ఐస్ క్రీములు, రిఫ్రెషింగ్ స్నాక్స్ వంటి ప్రత్యేకమైన ఉత్పత్తులపై దృష్టి పెడుతున్నాయి. ఉదాహరణకు, హావ్‌మోర్ ఐస్ క్రీమ్ ఐపీఎల్ కోసం ప్రత్యేకంగా ప్రీమియం ప్యాక్‌లను ప్రవేశపెడుతోంది. వేసవి సీజన్‌ను అదనుగా తీసుకొని రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ తన స్పోర్ట్స్ డ్రింక్స్‌ను ప్రమోట్ చేసుకునేందుకు ఐపీఎల్ జట్లలో రైట్స్ దక్కించుకుంది.

### పెరిగిన ప్రకటన వ్యయాలు

వేసవి నెలల్లో ఎఫ్ఎంసీజీ కంపెనీ ఉత్పత్తుల వినియోగం అధికమవడంతోపాటు అందుకు అనుగుణంగా ప్రకటన వ్యయాలు సైతం గణనీయంగా పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. తమ ఉత్పత్తులు పెద్దమొత్తంలో ప్రేక్షకులను చేరుకోవడానికి టెలివిజన్, డిజిటల్ ప్రకటనలు రెండింటిలోనూ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ సీజన్‌లో ఐపీఎల్ కోసం టెలివిజన్, ఓటీటీ ప్లాట్‌ఫామ్ నుంచి మొత్తం యాడ్ రెవెన్యూ రూ.4,500 కోట్లుగా ఉంటుందని అంచనా. ఇది గతేడాది కంటే 8–10 శాతం అధికం. కన్స్యూమర్ గూడ్స్ కంపెనీలు కూడా తమ ఉత్పత్తుల ప్రచారాలు ప్రత్యేకంగా, సృజనాత్మకంగా ఉండాలని కోరుకుంటున్నాయి. ఉదాహరణకు, కోకాకోలా అమ్మకాలను పెంచడానికి డొమినోస్ స్టోర్లలో క్రాస్ ప్రమోషన్ చేస్తోంది.



## అమ్మకాల్లో తగ్గేదేలే.. మార్కెట్లో విండ్సర్ హవా!

భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్లకు మంచి డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని 'ఎంజీ మోటార్' కొత్త 'విండ్సర్' లాంచ్ చేసింది. కంపెనీ ఈ కారును మార్కెట్లో లాంచ్ చేసినప్పటి నుంచి మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. 2024 అక్టోబర్ నుంచి 3000 యూనిట్లకు తగ్గకుండా కంపెనీ విండ్సర్ కార్లను విక్రయిస్తోంది.

**ఎంజీ మోటార్ ఇండియా.. జనవరి 2025లో 3,277 యూనిట్ల విండ్సర్‌లను విక్రయించింది. డిసెంబర్ 2024లో 3,785 యూనిట్లు, నవంబర్ 2024లో 3,144 యూనిట్లు, అక్టోబర్ 2024లో 3,116 యూనిట్ల అమ్మకాలు సాధించినట్లు వెల్లడించింది. ఈ కారు ఎక్సైట్, ఎక్స్‌క్లూజివ్, ఎసెన్స్ అనే వేరియంట్లలో లభిస్తుంది. వీటి ధరలు వరుసగా రూ. 13.99 లక్షలు, రూ. 14.99 లక్షలు, రూ. 15.99 లక్షలు (ఎక్స్ షోరూమ్).**

ఎంజీ విండ్సర్ కారును బ్యాటరీ–యాజ్–ఎ–సర్వీస్ కింద కూడా కొనుగోలు చేయవచ్చు. ఈ విధంగా కొనుగోలు చేస్తే.. ధరలు చాలా తగ్గుతాయి. ఈ ఎలక్ట్రిక్ కారు 38%నెౌప్ర% లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (%వాఫీ%) బ్యాటరీతో కూడిన మాగ్నెట్ సింక్రోనస్ మోటారును పొందుతుంది. ఒక ఫుల్ ఛార్జిపై ఇది 332 కిమీ రేంజ్ అందిస్తుంది.



## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

సోమవారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 548.39 పాయింట్లు లేదా 0.70 శాతం నష్టంతో.. 77,311.80 వద్ద, నిఫ్టీ 182.85 పాయింట్లు లేదా 0.78 శాతం నష్టంతో.. 23,377.10 వద్ద నిలిచాయి.

కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో నిలిచాయి. ట్రెంట్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలోకి చేరాయి.

## ఇప్పుడు బంగారంపై పెట్టుబడి సురక్షితమేనా?

**సోమవారం 10 గ్రాముల బంగారం ధర రూ. 87,000 దాటేసింది. డొనాల్ట్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడైనప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా.. స్టాక్ మార్కెట్లో గందరగోళం నెలకొంది. ఓవైపు పసిడి ధరలు పెరుగుతుంటే.. మరోవైపు రూపాయి (డాలర్‌తో పోలిస్తే) బలహీనపడుతోంది. ఈ సమయంలో చాలామంది పెట్టుబడిదారుల చూపు బంగారంపై పడింది.**

స్టాక్ మార్కెట్లో వచ్చే నష్టాల నుంచి తప్పించుకోవడానికి లేదా భర్తీ చేసుకోవడానికి బంగారంపై పెట్టుబడి పెడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బంగారం మీద పెట్టుబడి సురక్షితమని నిపుణులు కూడా చెబుతున్నారు. ప్రజలు తమ పెట్టుబడి సురక్షితంగా ఉండాలని గోల్డ్ మీద పెట్టుబడి పెట్టడం వల్ల.. బంగారానికి డిమాండ్ పెరిగిపోతోంది. డిమాండ్ పెరగడం వల్ల పసిడి ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి.

ప్రపంచంలోని అన్ని సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. అంతే కాకుండా రష్యా – ఉక్రెయిన్ యుద్ధాల కారణంగా కూడా చాలామంది బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. ఇవన్నీ బంగారం ధరలు పెరగడానికి కారణమవుతున్నాయి. రూపాయి పతనం అయినప్పుడు.. ప్రజల చూపు డాలర్ మీద లేక.. బంగారం మీద పడుతుంది.

ఇప్పుడు బంగారంపై ఇన్వెస్ట్ చేయొచ్చా?

స్టాక్ మార్కెట్ల మాదిరిగానే.. బంగారం భవిష్యత్తు మీద కూడా ఖచ్చితమైన అభిప్రాయాలు లేదు. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ ధరలు ఇలాగే పెరుగుతాయని కూడా ఖచ్చితంగా చెప్పలేము. కాబట్టి బంగారంపై ఒకేసారి పెట్టుబడి పెట్టడానికి బదులుగా.. రేటు తగ్గిన ప్రతిసారీ తక్కువ మొత్తంలో బంగారం కొనుగోలు చేయడం ఉత్తమమని పలువురు నిపుణులు సూచిస్తున్నారు.

దీర్ఘకాలికంగా బంగారంపై పెట్టుబడులు పెట్టాలనుకుంటే.. గోల్డ్ ఈటీఎఫ్, సావరిన్ గోల్డ్ ఫండ్ వంటి వాటిలో పెట్టుబడి పెట్టవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. అంతే కాకుండా బంగారం కొనేవారు.. ఆభరణాలు లేదా బిస్కెట్స్ రూపంలో కొనుగోలు చేయవచ్చు. కానీ తయారీ చార్జీలు వంటి వాటిని బేరీజు వేసుకోవాలి.

**ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాల పరిస్థితులు ఆశాజనకంగా లేవు, ద్రవ్యోల్బణం కూడా ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాబట్టి ఇప్పుడు బంగారంపై పెట్టుబడి పెట్టడానికి ఇదో మంచి అవకాశం . అయితే ఈ ట్రెండ్ ఇలాగే ఎన్ని రోజులు కొనసాగుతుందో ఖచ్చితంగా చెప్పలేము. కాబట్టి పరిస్థితులను కూడా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.**





# స్టార్ హీరోయిన్ కూతురి పెళ్లి..

## చిరంజీవితో సూపర్ హిట్ సాంగ్!

కన్నడ సినీ ఇండస్ట్రీలో జయమాల అప్పట్లో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు కన్నడతో పాటు తెలుగు, తుళు, తమిళ భాషల్లో కూడా హీరోయిన్‌గా అభిమానులను మెప్పించింది. దక్షిణ కన్నడ జిల్లాలో జన్మించిన జయమాల పెరిగింది మాత్రం చిక్‌మంగళూరు జిల్లాలోనే. ఆమె కాస్ దాయె కండన అనే తుళు చిత్రంతో సినీరంగ ప్రవేశం చేసింది. ఆ తరువాత నటిగా ఫేమ్ తెచ్చుకున్న ఆమె కన్నడ కంఠీరవ రాజ్ కుమార్, విష్ణువర్ధన్, అంబరీష్, లోకేష్, శంకర్ నాగ్, అనంతనాగ్, శివరాజకుమార్, రాఘవేంద్ర రాజకుమార్, టైగర్ ప్రభాకర్(తెలుగు నాట కన్నడ ప్రభాకర్‌గా పాపులర్) వంటి సుప్రసిద్ధ కన్నడ స్టార్ హీరోల సరసన నటించింది.

### చిరంజీవితో జయమాల..

కాగా.. తెలుగులో జయమాల అర్జున గర్వభంగం (1979), భామా రుక్మిణి (1983), రాక్షసుడు (1986)(చిరంజీవి) చిత్రాల్లో నటించింది. రాక్షసుడు చిత్రంతో ఈమె తెలుగులో కూడా బాగా పాపులర్ అయింది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో కలసి "నీ మీద నాకు ఇదయ్యో...అందం నే దాచలేను పదయ్యో.." అనే పాటతో మెప్పించింది. ఈ సాంగ్ సూపర్ హిట్ కావడంతో చిరంజీవితో పాటు తెలుగు వాళ్ల దృష్టిని ఆకర్షించింది

తాజాగా ఆమె కూతురు సౌందర్య వివాహం ఘనంగా జరిగింది. బెంగళూరులో జరిగిన ఈ పెళ్లికి పలువురు కన్నడ అగ్ర సినీతారలంతా హాజరయ్యారు. కిచ్చా సుదీప్, కేజీఎఫ్ హీరో యశ్ సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

కాగా.. జయమాల మొదట కన్నడ నటుడు టైగర్ ప్రభాకర్‌ను వివాహం చేసుకుంది. అనేక తెలుగు చిత్రాల్లో విలన్‌గా బాగా పాపులరిటీ తెచ్చుకున్నారు. రాక్షసుడు చిత్రంలో కూడా ప్రధాన విలన్‌గా నటించడం

# అలా మాట్లాడటం తప్పే.. నా ఈవెంట్‌లో జరిగినందుకు సారీ: విశ్వక్ సేన్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లైలా మూవీతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా లైలా టీమ్ హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అయితే ఈవెంట్‌లో టాలీవుడ్ నటుడు పృథ్వీ చేసిన కామెంట్స్ వివాదానికి దారితీశాయి. దీంతో ఆయన చేసిన కామెంట్స్‌పై లైలా చిత్రబృందం స్పందించింది. ఈ సందర్భంగా హీరో విశ్వక్ సేన్, నిర్మాత సాహు గారపాటి క్షమాపణలు చెప్పారు. మా ఈవెంట్‌లో జరిగినందువల్లే మేము క్షమాపణలు చెబుతున్నట్లు విశ్వక్ సేన్ వెల్లడించారు. ప్రత్యేకంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన లైలా మూవీ టీమ్ టాలీవుడ్ నటుడు పృథ్వీ చేసిన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు.

### పృథ్వీ వ్యాఖ్యలపై సారీ చెప్పిన విశ్వక్ సేన్

విశ్వక్ సేన్ మాట్లాడుతూ..'మా ఈవెంట్‌లో జరిగింది. ఆ వ్యక్తి మాట్లాడిన వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు. పృథ్వీ మాట్లాడిన విషయం మాకు తెలీదు. ఎందుకంటే నా ఈవెంట్‌లో జరిగినందువల్లే మీ అందరికీ సారీ చెబుతున్నా. అతను నటించాడు సినిమాలో. రెండు రోజుల్లో మా సినిమా జనాల్లోకి వెళ్తోంది. అతను మాట్లాడిన దానికి.. మా సినిమాకు సంబంధం లేదు. సినిమా ఈవెంట్‌లో పాలిటిక్స్, నంబర్స్ గురించి మాట్లాడటం తప్పే. చాలా కష్టపడి సినిమా తీశాం. నేను ఈ వివాదం ఇంతటితో ముగిస్తున్నా. మా ప్రమేయం లేని దానికి మమ్మల్ని బలి చేయొద్దంటూ' అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ..' సోషల్ మీడియాలో బాయ్‌కాట్ లైలా ట్రెండ్ అవ్వడం చూసి షాక్‌కు గురయ్యాం. అది మాకు తెలిసి జరగలేదు. సినిమాని అందరూ సినిమాగా చూడండి. గెస్ట్‌లుగా వచ్చిన వాళ్లు ఏమి మాట్లాడతారో మాకు తెలీదు' అని అన్నారు.


# ఏ చిత్రానికయినా కంటెంటే అత్యంత కీలకం: మంత్రి కోమటిరెడ్డి



తక్కువ బడ్జెట్ చిత్రమా? కొత్త నటీనటులా అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయని తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కంటెంట్ ప్రధానంగా వచ్చే చిత్రాలే ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతున్నాయని ఆయన్ తెలిపారు. "తకిట తదిమి తందాన" చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కారం అనంతరం ఆయన చిత్రబృందాన్ని అభినందిస్తూ పైవిధంగా పేర్కొన్నారు.

"మర్డర్" మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానరుపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్ర ఫస్ట్ లుక్ ను మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేశారు.

# ఎవరైనా ప్రేమిస్తారని ఎదురుచూస్తున్నా..



'రన్ రాజా రన్' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్‌గా సీరత్ కపూర్ పరిచయం అయ్యారు. ఆ తర్వాత 'టైగర్', 'రాజుగారి గది 2','ఒక్క క్షణం' వంటి చిత్రాల్లో సీరత్ నటనకు ప్రేక్షకులు మంచి మార్కులేవేశారు. సిద్ధూ జొన్నలగడ్డతో తను నటించిన కృష్ణ అండ్ హీజ్ లీల సినిమా ఈ వాలంటైన్స్ డే సందర్భంగా 'ఇట్స్ కాంప్లికేటెడ్' పేరుతో విడుదల కానుంది. ఈ సందర్భంగా సడెన్‌గా హైదరాబాద్‌లో కనిపించిన ఈ బ్యూటీ వాలంటైన్స్ డే ప్లాన్స్ గురించి చెప్పింది.

ఎవరితోనైనా ప్రేమలో ఉన్నారా..? అంటూ సీరత్ కపూర్‌ను మీడియా ప్రశ్నించగా అందుకు ఆమె చాలా ఫన్నీగా సమాధానం చెప్పింది. ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాని ఆమె క్లారిటీ ఇచ్చింది. గతంలో కూడా లవర్ లేదని పేర్కొంది. అయితే, ఈ ఫిబ్రవరి 14న వాలంటైన్స్ డే నాడు ఎవరైనా రోజా పువ్వు ఇస్తారేమోనని ఎదురుచూస్తున్నానని చెప్పింది. వాస్తవంగా ఆమెపై పెద్దగా రూమర్స్ వచ్చిన వార్తలు కనిపించవు. చిత్ర పరిశ్రమలోని ప్రతి హీరోయిన్ ఫలానా వ్యక్తితో డేటింగ్ అంటూ రూమర్స్ రావడం కామన్‌గా మారింది. కానీ, సీరత్‌పై అలాంటివి కనిపించవ్. తాజాగా ఆమె చేసిన కామెంట్‌తో ఫిబ్రవరి 14న ఆమెకు చాలా రోజా పూలు రావచ్చని నెటిజన్లు తెలుపుతున్నారు.

గతంలో కూడా లవ్ లవ్ ప్రపోజల్స్ గురించి ఆమె ఇలా చెప్పింది. కాలేజ్ డేస్‌లో కొంతమంది అబ్బాయిలు ప్రపోజ్ చేశారని ఆమె తెలిపింది. అబ్బాయిలు అంత ధైర్యంగా అమ్మాయిలకు ఎలా ప్రపోజ్ చేస్తారా..? అని నవ్వుకునేదాన్ని. 'ఆ విషయంలో అబ్బాయిలంటే నాకు గౌరవం ఏర్పడింది.

అయితే నేను ఎవరి లవ్‌నీ అంగీకరించలేదనుకోండి (నవ్వుతూ). షూటింగ్‌లు ఆరంభమయ్యాక రొమాంటిక్ సీన్స్ చేయాలంటే.. కథలోని పాత్ర డిమాండ్ చేస్తే ఆ సీన్స్‌లో నటిస్తాను. తప్పదు' అని పేర్కొంది.



# నా హృదయంలో ప్రత్యేక స్థానం - రష్మికా మందన్నా

'పుష్ప: ది రైజ్', 'పుష్ప 2: ది రూల్' సినిమాల్లో శ్రీవల్లి పాత్రతో జాతీయ స్థాయిలో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు రష్మికా మందన్నా. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప: ది రైజ్'(2021), 'పుష్ప 2: ది రూల్'(2024) సినిమాలు ఏ స్థాయిలో విజయం సాధించి, వసూళ్లతో పాటు రికార్డులు సాధించాయో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో 'పుష్ప 2: ది రూల్' థ్యాంక్స్ మీట్ ఘనంగా నిర్వహించారు మేకర్స్.

అయితే జిమ్‌లో కాలికి తగిలిన గాయం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న రష్మిక ఈ థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయారు. దీంతో చిత్రయూనిట్‌కి కృతజ్ఞతలు చెబుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు రష్మిక. "శనివారం జరిగిన 'పుష్ప 2: ది రూల్' థ్యాంక్స్ మీట్‌లో నేను పాల్గొనలేకపోయాను.

# ఛాంపియన్స్ ట్రోఫీ..

## టీమిండియా ప్రయాణానికి ముహూర్తం ఖరారు!?



క్రికెట్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ప్రారంభం కానుంది. పాక్ జట్టు ఈసారి ఆతిథ్య హెూదాలో బరిలోకి దిగనుంది. పాకిస్తాన్ ఓ ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వనుండడం 29 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీంతో ఈ మెగా టోర్నీని విజయవంతంగా నిర్వహించాలని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు భావిస్తోంది.

అయితే భారత్ ఆడే మ్యాచ్‌లు మొత్తం దుబాయ్ వేదికగా జరగనున్నాయి. భారత్ సెమీఫైనల్, ఫైనల్‌కు చేరినా ఈ మ్యాచ్‌లు కూడా దుబాయ్‌లోనే జరగనున్నాయి. ఇక ఇప్పటికే ఈ ఈవెంట్‌లో పాల్గొనే ఆ దేశ క్రికెట్ బోర్డులు తమ జట్లను సైతం ప్రకటించాయి. ఈ మినీ వరల్డ్‌కప్ కోసం అన్ని దాదాపు అన్ని తమ సన్నాహకాల్లో బీజీబీజీగా ఉన్నాయి. భారత్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతుండగా.. దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లు ట్రైసిరీస్‌లో తలపడుతున్నాయి.

### ముహూర్తం ఖరారు..

కాగా మెగా టోర్నీ కోసం భారత జట్టు దుబాయ్ వెళ్లేందుకు ముహర్తం ఖారారైంది. ఫిబ్రవరి 15న రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా దుబాయ్‌కు పయనం కానుంది. భారత జట్టు ప్రస్తుతం మూడు వన్డేల ద్వైపాక్షిక సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడుతోంది. ఇప్పటికే రెండు వన్డేల ముగియగా.. ఆఖరి వన్డే బుధవారం(ఫిబ్రవరి 12) జరగనుంది. ఆ తర్వాత రెండు రోజులు విశ్రాంతి తీసుకుని ఈ మెగా టోర్నీలో పాల్గోనేందుకు రోహిత్ సేన వెళ్లనుంది.

అదేవిధంగా స్పోర్ట్స్ టాక్ రిపోర్ట్ ప్రకారం.. భారత జట్టు ఎటువంటి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడకుండానే నేరుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.సాధారణంగా ప్రతీ ఐసీసీ ఈవెంట్‌కు ముందు ఆయా జట్లు కనీసం ఒక ప్రా□క్టీస్ మ్యాచ్ అయినా ఆడుతాయి.

తొలుత భారత్ కూడా యూఏఈ లేదా బంగ్లాదేశ్‌తో ఓ వార్మాప్ మ్యాచ్ ఆడనున్నట్లు వార్తలు వినిపించాయి. కానీ జట్ల బీజీ షెడ్యూల్ కారణంగా వార్మాప్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఐసీసీకి వీలుపడలేదు. ఇక ఈ మెగా టోర్నీలో భారత జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

### ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, షమీ, అర్ష్‌దీప్ సింగ్

## క్రిస్ గేల్‌ను అధిగమించిన రోహిత్..

# ప్రపంచ రికార్డుకు గురి



తాను బ్యాట్ ఝులిపిస్తే ప్రత్యర్థి జట్టు బౌలర్ల పరిస్థితి ఎలా ఉంటుందో.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి నిరూపించాడు. ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో ఆకాశమే హద్దుగా చెలరేగి.. బౌండరీలు, సిక్స్‌ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో రో'హిట్'.. వెస్టిండీస్ హార్డ్ హిట్టర్ క్రిస్ గేల్‌సిక్సర్ల రికార్డును బద్దలుకొట్టాడు. అంతేకాదు.. అరుదైన ప్రపంచ రికార్డుకు మరింత చేరువయ్యాడు.

కాగా గత కొంతకాలంగా బ్యాటింగ్ కష్టాలు ఎదుర్కొంటున్న రోహిత్ శర్మ.. కటక్ వన్డేతో ఫామ్‌లోకి వచ్చేశాడు. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో డెబ్బై ఆరు బంతుల్లోనే శతకమార్కును అందుకుని.. తన వన్డే కెరీర్‌లో రెండో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించాడు. అతడి ఇన్నింగ్స్‌లో పన్నెండు ఫోర్లతో పాటు.. ఏడు సిక్స్‌లు ఉన్నాయి.

### రెండో స్థానానికి

ఈ క్రమంలో వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్ల జాబితాలో రోహిత్ శర్మ రెండోస్థానానికి చేరుకున్నాడు. క్రిస్ గేల్‌ను అధిగమించి షాహిన్ ఆఫ్రిది తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు. ఇప్పటి వరకు టీమిండియా తరఫున 267 వన్డేలు పూర్తి చేసుకున్న రోహిత్ 338 సిక్స్‌లు బాదాడు.

మరోవైపు.. వెస్టిండీస్ తరఫున 301 వన్డేల్లో గేల్ 331 సిక్సర్లు కొట్టాడు. ఇక పాకిస్తాన్ ఆల్‌రౌండర్ షాహిద్ ఆఫ్రిది 351 సిక్స్‌లతో వన్డేల్లో అత్యధిక సిక్సర్ల వీరుడిగా కొనసాగుతున్నాడు. అతడి ప్రపంచ రికార్డుకు రోహిత్ శర్మ ఇంకా కేవలం పదమూడు సిక్స్‌ల దూరంలో ఉన్నాడు.

అయితే, అంతర్జాతీయ క్రికెట్‌లో ఓవరాల్‌గా టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లలో కలిపి రోహిత్ శర్మ ఇప్పటికే అత్యధిక సిక్సర్ల వీరుడిగా అవతరించిన విషయం తెలిసిందే. అతడి ఖాతాలో ఏకంగా 631 సిక్స్‌లు ఉన్నాయి. రోహిత్ వన్డేల్లో 338, టీ20లలో 205, టెస్టుల్లో 88 సిక్స్‌లు బాదాడు.

# జ్యోతి 'హ్యాట్రిక్'

### 100 మీటర్ల హర్డిల్స్‌లో వరుసగా మూడోసారి స్వర్ణం నెగ్గిన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్



డెహ్రాడూన్: జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ఖాతాలో ఐదో స్వర్ణ పతకం చేరింది. ఆదివారం జరిగిన మహిళల అథ్లెటిక్స్ 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి యర్రాజీ పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. విశాఖపట్నం జిల్లాకు చెందిన జ్యోతి 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్ రేసును అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 13.10 సెకన్లలో ముగించి జాతీయ క్రీడల్లో కొత్త రికార్డును నెలకొల్పింది. జాతీయ క్రీడల్లో జ్యోతికిది వరుసగా మూడో స్వర్ణ పతకం కావడం విశేషం. ఇటీవల దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా చేరిన జ్యోతి 2022 గుజరాత్, 2023 గోవా జాతీయ క్రీడల్లోనూ పసిడి పతకాలు సాధించింది. మరోవైపు 10 క్రీడాంశాల సమాహారమైన డెకాథ్లాన్ ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రోహిత్ రోమన్ (6753 పాయింట్లు) కాంస్య పతకాన్ని సాధించాడు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 12 పతకాలతో (5 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో ఉంది.

తెలంగాణకు రెండు కాంస్యాలు జాతీయ క్రీడల్లో ఆదివారం తెలంగాణకు రెండు కాంస్య పతకాలు లభించాయి. అథ్లెటిక్స్ మహిళల 4100 మీటర్ల రిలేలో నిత్య, మైథిలి ఆకుమడుపుల, మాలోత్ సింధు, అగసార నందినిలతో కూడిన తెలంగాణ జట్టు (47.58 సెకన్లు) కాంస్య పతకాన్ని సాధించింది.

## గాయం కారణంగా టోర్నీ నుంచి అవుట్..

# భర్తతో మ్యాచీ మ్యాచీగా



క్రితంసారి 2023లో దుబాయ్‌లో జరిగిన ఈ మెగా ఈవెంట్‌లో సింధు సభ్యురాలిగా ఉన్న భారత జట్టు కాంస్య పతకాన్ని సాధించింది. గువాహటిలో ఈనెల నాలుగో తేదీన మొదలైన జాతీయ శిక్షణ శిబిరం సందర్భంగా సింధు ప్రాక్టీస్ సమయంలో గాయపడింది.

ఎంఆర్ఐ స్కాన్ తీయగా సింధు కండరాల గాయం నుంచి కోలుకోవడానికి కొన్ని వారాల సమయం పడుతుందని తేలింది. దాంతో సింధు ఈ టోర్నీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఆసియా మిక్స్‌డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఈనెల 11 నుంచి 15 వరకు చైనాలోని కింగ్‌డావో నగరంలో జరుగుతుంది.

**ఆసియా మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత పతకావకాశాలకు దెబ్బ పడింది. భారత స్టార్ షట్లర్, ప్రపంచ మాజీ చాంపియన్ పీవీ సింధు కండరాల గాయం కారణంగా ఈ టోర్నీ నుంచి వైదొలిగింది.**

గ్రూప్ 'డి'లో ఉన్న భారత్ ఈనెల 12న మకావు జట్టుతో, 13న దక్షిణ కొరియా జట్టుతో ఆడుతుంది. ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల (పురుషుల, మహిళల సింగిల్స్, పురుషుల, మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్) చొప్పున జరుగుతాయి.

భారత బ్యాడ్మింటన్ జట్టు: లక్ష్య సేన్, ప్రణయ్, సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి, ధ్రువ్ కపిల, అర్జున్, సతీశ్ కుమార్, మాళవిక బన్సోద్, గాయత్రి గోపీచంద్, ట్రెసా జాలీ, అశ్విని పొన్నప్ప, తనీషా క్రాస్టో, ఆద్య.

### మ్యాచీ మ్యాచీ

ఇదిలా ఉంటే.. గాయం కారణంగా ఆటకు దూరమైన పీవీ సింధు వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించింది. భర్త వెంకట దత్తసాయితో కలిసి క్వాలిటీ టైమ్ స్పెండ్ చేస్తోంది. ఈ క్రమంలో ఇద్దరూ చాక్లెట్ కలర్ దుస్తులు ధరించిన ఉన్న ఫొటోను షేర్ చేసిన సింధు.. 'మ్యాచీ మ్యాచీ' అంటూ మురిసిపోయింది.



### శభాష్ మానస్

న్యూఢిల్లీ: భారత పురుషుల టెన్నిస్ రైజింగ్ స్టార్ మానస్ ధామ్నే తన కెరీర్‌లో తొలి ప్రొఫెషనల్ టైటిల్ సాధించాడు. ట్యూనిషియాలో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) ఎం15 టోర్నీలో 17 ఏళ్ల మానస్ విజేతగా నిలిచాడు. ఐటీఎఫ్ ర్యాంకింగ్స్‌లో 64వ స్థానంలో ఉన్న ఈ మహారాష్ట్ర కుర్రాడు ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో 2%-6, 6-0, 6-%2తో ఇటలీకి చెందిన లొరెంజో కార్బోనిపై గెలుపొందాడు.